https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
పేజీలు : 12 | ఆదివారం అక్టోబర్ 01-2023 | https://vijayamdaily.com

# చచ్చిన పీనుగు కాంగ్రెస్ పార్టీ





- 6 గ్యారెంటీలు ఆరిపోయే దీపాలు మాత్రమే
- కేసీఆర్ దేవుడు అని పొగిడిన వారే.. దుర్మార్గుడంటున్నారు
- కాంగ్రెస్ పార్టీపై మండిపడిన మంత్రి కేటీఆర్
- రైతు బందువు ఎవరు.. రాబందు ఎవరో ప్రజలు ఆలోచించాలి
- స్వాతిముత్యం సినిమాలో కమలహాసన్ 'సంద్ర'
- వెయ్యి కోట్ల సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు పెట్టాం
- ఈ నియోజకర్గంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంద్ పథకం అమలు చేస్తాం
- హామీల వర్షం కురిపించిన మంత్రి కేటీఆర్

## అరిగిపోయిన గ్రామ్ ఫోన్ కాంగ్రెస్

## 150 ఏళ్ల క్రితం పుట్టిన కాంగ్రెస్ పార్టీ వారెంటి అయిపోయింది

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అరిపోయిన దీపంలాంటిదని, 150ఏళ్ల క్రితం పుట్టిన కాంగ్రెస్ పార్టీ అరిగిపోయిన గ్రామ్ పోన్ లాంటిదని, వారంటీ అయిపోయిందని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు కాంగ్రెస్ పార్టీపై ద్వజమెత్తారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి ప్రత్యేక హెలికాప్టర్‌లో వచ్చిన మంత్రి కేటీఆర్ సత్తుపల్లి నియోకవర్గంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన శిలాపలకాలను అవిష్కరించారు. మీగతా 2లో..

## కాంగ్రెస్ తుంగ పూస లాంటిది..!

- ఎంత తొక్కితే అంత లేస్తం
- కాంగ్రెస్ లేకపోతే నీకు బతుకే లేదు
- విమర్శించే ముందు నీ స్థాయి ఏంటో తెలుసుకో
- చెప్పుకోడానికి చేసిందేమీ లేక కాంగ్రెస్ పై విమర్శల
- రాజకీయాల్లో డబ్బులు ఎర చుపిందే బీఆర్ఎస్
- గాలి మోటార్‌లో వచ్చి గాలి మాటలు కాదు
- దమ్మంటే అభివృద్ధిపై చర్చ పెట్టు
- మంత్రి కేటీఆర్ పై పువ్వాళ దుర్గాప్రసాద్ ఫైర్




(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ ఓ తుంగ పూస లాంటిదని ఎంత గట్టిగా తొక్కితే అంతపైకి లేస్తా మని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మంత్రి కెటిఆర్ పై ఫైర్ అయ్యారు.

6లో..

## బీఆర్ఎస్ గెలుపే అభివృద్ధికి మలుపు

- వారెంటీ లేని కాంగ్రెస్ ను అడ్రస్ లేకుండా చేయాలి
- రాష్ట్రంలో గులాబీ విప్లవం నడుస్తున్నది
- రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా
- ఎమ్మెల్యే రాముల నాయక్ పదవిని త్యాగం చేయటం గొప్ప విశేషం
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బానోతు మదన్ లాల్ ను గెలిపించాలి
- కొణిజర్ల మండలం గుబ్బగుర్తిలో పర్యటించిన మంత్రులు కేటీఆర్, పువ్వాడ

6లో..



(వైరా-విజయంన్యూస్)

ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ గెలుపే.. అభివృద్ధికి మలుపు కావాలని,, అందుకే జిల్లా ప్రజలందరు మీ జిల్లా అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి లో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ పామాయిల్ ఫ్యాక్టరీకి రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు,

# చచ్చిన పీనుగు కాంగ్రెస్ పార్టీ



(మొదటిపేజీ తరువాయి..)

ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పలు అభివృద్ధి పనులకు మంత్రులు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ అరిగిపోయిన గ్రామ్ పోన్‌లా పదేపదే అదే విషయాన్ని పాతచింతకాయ పచ్చడిని కొత్త పచ్చడి అన్నట్లుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 150ఏళ్ల క్రితం పుట్టిన పార్టీకి ఇంకా ఆయుస్సు ఉంటుందా..? వారెంట్ అయిపోయిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఆ పార్టీని పట్టుకుని కొందరు మన పార్టీ నుంచి పోయినోళ్లు బీఆర్ఎస్ పార్టీని ఏదో చేస్తామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని, వాళ్ల ఆటలు తెలంగాణలో సాగవని యద్దేవా చేశారు. ఓడిపోయి ఇంట్లో కూర్చున్న ఓ పెద్ద మనిషిని జిల్లా స్థాయిలో పెద్ద పదవిలో కుర్చోపెట్టి అభివద్ధి కోసం అద్భుతమైన నిధులు మంజూరు చేస్తే పరిపాలన చేతగాక ఓడిపోయి, వారి చేతగాని తనాన్ని ఒప్పుకోకుండా మాపై నిందలేస్తున్నారని దుయ్యబట్టారు. ఓడిపోయిన వ్యక్తిని మంత్రి చేసిన ఘనత కేసీఆర్ దేనని, అలాంటి కేసీఆర్ ను విమర్శించి పార్టీ నుంచి వెళ్లిపోయారన్నారు. పదవి రాలేదని మాత్రమే విమర్శలు చేస్తున్నారని అన్నారు. దేవుడు అని పొగిడిన వారే నేడు కేసీఆర్ దుర్మార్గుడు అనటం ఎంత వరకు సమంజసం వారికే తెలియాలని అన్నారు. ప్రజలందరు గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. గ్యారెంటీ అంటూ కాంగ్రెస్ నాయకులు కొత్త కొత్త డైలాగ్ లు వాడుతున్నారని, 6 గ్యారంటీ పథకాలు అరిపోయే దీపాలు మాత్రమేనని విమ్మర్శించారు. కాంగ్రెస్ కు హైద్రాబాద్ లో లోకామెండ్,బెంగుళూరు లో న్యూకామెండ్, ఢిల్లీలో హైకమేండ్ అంటూ విమర్శలు చేశారు.

## ముసలి నక్క కాంగ్రెస్ :మంత్రి కేటీఆర్

భారతదేశంలో ఎక్కడ కూడా రూ.4 వేలు పించన్ ఇవ్వటం లేదని, 60 ఏళ్లు 200 పెన్షన్ ఇచ్చిన కాంగ్రెస్ వాళ్ళు నేడు రూ.4 వేలు ఇస్తామంటే ఎలా నమ్మాలని ఆరోపించారు. 150 సంవత్సరాల ముసలి నక్క కాంగ్రెస్..వాళ్ళను నమ్మితే కుక్క తోక పట్టుకుని గోదారి ఇదినట్టేనని దుయ్యబట్టారు. 6 దశాబ్దాలు మనల్ని సతాయించిన వాళ్ళు ఇప్పుడు వచ్చి 6 గ్యారెంటీ లు అంటే నమ్మేద్దామా.?? అంటూ ప్రశ్నించారు. ప్రజలందరు ఆలోచన చేయాలని కోరారు. 75 ఏళ్ల లో 11 సార్లు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారని, ఏనాడు కూడా ప్రజల గురించి ఆలోచించలేదన్నారు. ప్రభుత్వం లో ఉన్నప్పుడు పనులు చేయటం చేతకాదు కానీ ఒక్క అవకాశం ఇవ్వాలని ఇప్పుడు కోరుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ కు ఓటేస్తే మూడు గంటల కరెంట్,ఏడాదికో ముఖ్య మంత్రి,అన్ని కుంభకోణాలు గ్యారెంటీ అని ఆరోపించారు. దోచుకోవడం తప్ప ఇంకొకటి తెలియదని కాంగ్రెస్ పై మంత్రి కేటీఆర్ ద్వజమెత్తారు. టికెట్ ల కోసం కోట్ల రూపాయలకు సీట్లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు.

## కర్ణాటక నుండి వందల కోట్లు వస్తున్నాయ్.. జాగ్రత్త

కాంగ్రెస్ కోసం కర్ణాటక ప్రభుత్వం వందల కోట్లను సూటికేస్‌లో పంపిస్తోందని, ప్రజలందరు డబ్బులకు అమ్ముడు పోవ్వోద్దని, ఆలోచన చేసి ఓట్లేయాలని మంత్రి కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ వాళ్లు డబ్బులు ఇస్తే తీసుకుని ఓటు మాత్రం కార్ గుర్తు కే వేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉందంటే.. తెలంగాణ టూ ఢిల్లీ వయా బెంగుళూరు అన్నట్లుగా ఉందన్నారు. గతంలో అధిష్టానం మాత్రమే ఉండేదని, ఇప్పుడు వయా అనే స్టాఫ్ ఏర్పడిందన్నారు. అక్కడ నుంచే తెలంగాణ రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. గతంలో ఆంధ్రోళ్ల చేతిలో కాంగ్రెస్ నేతలు అన్నట్లుగా ఉండేదని, ఇప్పుడు బెంగుళూరోళ్ల చేతిలో తెలంగాణ కాంగ్రెస్ అన్నట్లుగా ఉందన్నారు.

## సంక్షేమాభివద్దిలో తెలంగాణే నెంబర్ వన్

భారతదేశంలో సంక్షేమాభివద్దిలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని, ఎన్నో రాష్ట్రాలకు ఎన్నో తెలంగాణ పథకాలు అదర్శంగా నిలిచాయని అన్నారు. దేశంలోనే ఆదర్శ పరిపాలన అందిస్తున్న ఏకైక సీఎం కల్వకుంట చంద్రశేఖర్ రావు మాత్రమేనని స్పష్టం చేశారు. రూ73 వేల కోట్లను రైతులకు రైతు బందు పేరుతో సీఎం కేసీఆర్ లబ్ధిదారులకు అకౌంట్ లలో వేశారని తెలిపారు. సీఎం కేసీఆర్ వచ్చాక రూ.43 వేల కోట్లతో తెలంగాణ రాష్ట్రం లో ఇంటింటికీ నల్లా నీళ్ళు ఇచ్చామని, నిరంతరం 24గంటల పాటు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నామని తెలిపారు. 24 గంటలు కరెంట్ ఎక్కడ వస్తుంది అని కాంగ్రెస్ ఎంపీ అడుగుతున్నాడు, ఖమ్మం జిల్లా కు వచ్చి కరెంట్ తీగలను గట్టిగా పట్టుకుని చూస్తే కరెంట్ వస్తుందో రాదో అని తెలుస్తుందని సూచించారు. రెండు టర్ముల్లో గతం లో ఎన్నడూ లేనంత అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వం చేసింది. ఆడబిడ్డలకు కేసీఆర్ మేనమామ లా పెళ్లిళ్లు చేశారని, కాంగ్రెస్ హాయం లో ప్రభుత్వ హాస్పటల్ దయనీయ పరిస్థితిపై సినిమాలో పాటలు వచ్చేవి..నేడు ఆ పరిస్థితి లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం



లో 26 లక్షల మంది కి 200 పెన్షన్ వచ్చేదని, నేడు తెలంగాణ లో 46 లక్షల మందికి రూ.2వేల నుంచి 3వేల వరకు పెన్షన్ వస్తుందన్నారు. తండాలు కావాలన్న దశాబ్దాల డిమాండ్ ను నెరవేర్చింది కేసీఆర్ మాత్రమేనని గుర్తు చేశారు.

## అన్ని రంగాల్లో సత్తుపల్లి అభివృద్ధి

సత్తుపల్లికి నర్సింగ్,పాల్ టెక్నిక్ కళాశాల లు కేసీఆర్ మంజూరు చేసింది సీఎం కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. రూ.890 కోట్లు సత్తుపల్లి నియోజకవర్గం లోని రైతులకు రుణమాఫీ కింద జమైయ్యాయని అన్నారు. 90 శాతం సీతారామ ప్రాజెక్ట్ పనులు పూర్తి అయ్యాయని, గోదావరి జలాలు తెచ్చి ఏడున్నర లక్షల ఎకరాలకు నీరు తాడుపుతామని హామినిచ్చారు. ఎవరు రైతు బందు ఎవరు రాబందు ప్రజలు ఆలోచన చేయాలని ప్రజలను కోరారు. సత్తుపల్లి నియోజక వర్గం లోని ప్రతి దళిత కుటుంభానికి దళిత బంద్ పథకాన్ని అమలు చేస్తామన్నారు. హుజూరాబాద్ తరువాత సత్తుపల్లి లో దళిత బంద్ అమలు చేశామని, ప్రత్యేక అధికారులను



నియమించి దళిత బంద్ అమలు చేయాలని సూచించారు. గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపడతాం.చివరి యాదవ సోదరుడి వరకు గొర్రెలు పంపిణీ చేస్తామన్నారు. వెయ్యి కోట్ల సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కి ఖర్చు పెట్టామని సూచించారు. భారత దేశం లో ఆశా వర్కర్లకు తెలంగాణ అత్యధిక వేతనాలు ఇస్తుందన్నారు. చెప్పుడు మాటలు విని ఆశా వర్కర్లు ఇబ్బంది పడొద్దు.ఆందోళనను విరమించాలని కోరారు. స్వాతిముత్యం సినిమాలో కమలహాసన్ లాంటి వాడు సండ్ర వెంకటవీరయ్య అని మంత్రి కేటీఆర్ కొనియాడారు. సత్తుపల్లి జిల్లా కావాలంటే వెంకట వీరయ్య ను గెలిపించాలని కోరారు.

## సామాన్యుడ్ని మూడు సార్లు గెలిపించింది మీరే: సండ్ర

అత్యంత సామాన్యుడినైన నన్ను సత్తుపల్లి ప్రజలు ఆశీర్వదించి, ప్రభుత్వం లేకపోయిన మూడు సార్లు వరసగా గెలిపించి నన్నింతటి వాడ్ని చేశారని, మీ అందరి రుణం ఎలా తీర్చుకోవాలో కూడా నాకు తెలియడం లేదని, ఎంత పనిచేసిన మీ రుణం తీర్చలేమోననేమోనని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లి బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. మూడు సార్లు గెలిచిన ఏనాడు నేను అహంతో అహంభావంతో పనిచేయలేదన్నారు. ప్రజలతో కలిసిపోయి పనిచేశానని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేశానని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కి వందల కోట్ల రూపాయలను కేసీఆర్,కేటీఆర్ మంజూరు చేశారని తెలిపారు. మూడు వైద్య విధాన పరిషత్ లు కేవలం సత్తుపల్లి నియోజకవర్గం లో మాత్రమే ఉన్నాయని అన్నారు. దళితుడైన నేనే సత్తుపల్లి లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. బిఅర్ఎస్ అధికారం లోకి వచ్చాక ఎం అభివృద్ధి జరుగుతుందో ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసింది యన్టిఆర్ శిష్యుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రపంచం లోనే గుర్తింపు తెచ్చేలా కేసీఆర్ పాలన ఉందని, ఆయన పాలనలో నేను ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు హెలికాప్టర్ ద్వారా సత్తుపల్లిలోని జలగం వెంగళరావు స్మారక కళాశాల ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లికి విచ్చేసిన వారికి స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నాయకత్వంలో వేలాది మంది తరలివచ్చి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రచారరథంపై గులాబీ శ్రేణులకు అభివాదం చేస్తూ పురవీధుల గుండా సభాస్థలికి చేరుకున్నారు. సత్తుపల్లిలో రూ.90కోట్లతో చాకలి ఐలమ్మ దోభీఘాట్, డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ ఆడిటోరియం, షాధీఖానా, క్రిస్టియన్ భవన్, బస్టాండ్–ఎన్టీఆర్ నగర్ రోడ్డు విస్తరణ తదితర పనులకు వారు కలిసి శంకుస్థాపనలు చేశారు.



# అనోస్తున్నాడని.. అరెస్టుల పర్వం

- కాంగ్రెస్ నేతలతో పాటు, సీపీఎం,సీపీఐ, టీడీపీ నేతల అరెస్ట్
- అరెస్టలుపై మండిపడిన కాంగ్రెస్, సీపీఎం నేతలు
- ప్రతి పక్షాల గొంతు నొక్కుతున్నారు : జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల
- నిర్బంధంతో ప్రజలను ఆపగలరా: ఎండీ జావిద్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాష్ట్ర మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్ కుమార్ పర్యటిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. తెల్లవారు జామున ప్రతిపక్ష పార్టీల నాయకుల ఇండ్లను ముట్టడించిన పోలీసులు హైజ్ అరెస్ట్ చేశారు. ఇండ్ల నుంచి బయటకు వెళ్లనివ్వలేదు. కొందర్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు మహ్మద్ జావిద్ తో పాటు ముఖ్యమైన నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. మున్సిపల్ కార్పోరేషన్ లో కాంగ్రెస్ కు చెందిన కార్పోరేటర్లను కూడా ముందస్తు అరెస్ట్ లు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీతో పాటు సీపీఎం, సీపీఐ, టీడీపీ పార్టీల నాయకులు పోలీసుల



తీరుపై మండిపడ్డారు. ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు.

### పోలీసు నిర్భందాలతో గొంతునొక్కుతున్నారు: పువ్వాళ్ల

హౌస్ అరెస్టలు పేరుతో ప్రభుత్వం ప్రతి పక్షాలను గొంతు ఎత్తకుండా చేయడం అప్రజాస్వామికమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మండిపడ్డారు. శనివారం మంత్రి కెటిఆర్ పర్యటన నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ను పోలీస్ లు హౌస్ అరెస్ట్ చేసి నిర్బంధించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేటీఆర్ జిల్లా పర్యటన కు ఎలా వస్తావాని ప్రశ్నించినందుకు అరెస్ట్ లు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ హంగు ఆర్భాటాలతో ప్రజలను మళ్ళీ మోసం చేసేందుకు దేశ దిమ్మరిల తిరుగుతున్నారని ఎద్దేవ చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ముందు వాటిని అమలు చేసి కొత్త హామీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికార అహంతో అణచివేస్తే ప్రజలు మిమ్మల్ని అణచి వేస్తారని హెచ్చరించారు. నిజంగా అభివృద్ధి జరిగి ఉంటే హౌస్ అరెస్ట్ లు ఎందుకు అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన కాంగ్రెస్ నాయకులను బేషరుతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### నిర్భందాలతో ఎంతమందిని ఆపగలరు: జావిద్

పోలీసుల నిర్భందాలతో ప్రతిపక్షాల గొంతు



నొక్కుతున్నారని, అరెస్టులతో ప్రజాగొంతును, ప్రజల్లో వ్యతిరేకతను నిలవరించగలరా..? అని ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, పీసీసీ సభ్యులు మహ్మద్ జావిద్ ఆరోపించారు. శనివారం ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు కేటీ.రామారావు, ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ పర్యటిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా హైజ్ అరెస్ట్ చేశారు. హౌస్ అరెస్ట్ లు పేరుతో ప్రభుత్వం ప్రతి పక్షాలను గొంతు ఎత్తకుండా చేయడం అప్రజాస్వామికమని ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహమ్మద్ జావిద్ గారు మండిపడ్డారు. శనివారం మంత్రి కెటిఆర్ పర్యటన నేపథ్యంలో ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహమ్మద్ జావిద్ ను పోలీస్ లు హౌస్ అరెస్ట్ చేసి నిర్బంధించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేటీఆర్ జిల్లా పర్యటన కు ఎలా వస్తావాని ప్రశ్నించినందుకు అరెస్ట్ లు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ హంగు ఆర్భాటాలతో ప్రజలను మళ్ళీ మోసం చేసేందుకు దేశ దిమ్మరిల తిరుగుతున్నారని ఎద్దేవ చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ముందు వాటిని అమలు చేసి కొత్త హామీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికార అహంతో అణచివేస్తే ప్రజలు మిమ్మల్ని అణచి వేస్తారని హెచ్చరించారు. నిజంగా అభివృద్ధి జరిగి ఉంటే హౌస్ అరెస్ట్ లు ఎందుకు అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన కాంగ్రెస్ నాయకులను బేషరుతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మంత్రి కేటీఆర్ పర్యటనలో విషాదం

- భద్రాచలం పట్టణంలో దారుణం.. వీధుల్లో ఉన్న మహిళా హెడ్ కానిస్టేబుల్ మృతి
- విషాదంలో భద్రాద్రికొత్తగూడెం పోలీస్ శాఖ



(భద్రాచలం-విజయంన్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శనివారం జరుగుతున్న మంత్రుల పర్యటనలో విషాదం నెలకొంది.. మంత్రుల పర్యటన సందర్భంగా విధులు నిర్వహిస్తున్న మహిళా హెడ్ కానిస్టెబుల్ మురుగు కాల్వలో పడి చనిపోయిన సంఘటన భద్రాచలం పట్టణంలో చోటు చేసుకుంది. దీంతో భద్రాద్రికొత్తగూడెం పోలీస్ శాఖ విషాదంలో మునిగిపోయింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు, రాష్ట్రర వాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శనివారం పర్యటించారు. ముందుగా ఖమ్మం జిల్లాలోని వైరా, ఖమ్మం నియోజకవర్గంలో పర్యటించిన మంత్రులు, ఆ తరువాత మధ్యాహ్నం సమయానికి భద్రాచలం నియోజకవర్గంలో పర్యటించాల్సి ఉంది. అయితే భద్రాచలంలో కుండపోత వర్షం కురవడంతో హెలికాప్టర్ వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. వాతావరణం సహాకరించకపోవడంతో మంత్రుల పర్యటన రద్దైయ్యింది. అయితే మంత్రుల పర్యటిన సందర్భంగా ఏజెన్సీ మండలం కావడంతో భారీ బందోబస్తు నిర్వహించారు. డీఎస్పీలతో పాటు సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడికానిస్టెబుళ్లు, ప్రత్యేక టీమ్స్ ను



బందోబస్తు డ్యూటీలు వేశారు. పోలీసులు ఆ డ్యూటీల ప్రకారం బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో భద్రాచలంలో భారీ వర్షం కురిసింది. వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. భారీ వర్షానికి రామాలయం అన్నదాన సత్రం సమీపంలో భారీగా వర్షపునీరు చేరింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న కొత్తగూడెం పోలీస్ కంట్రోల్ రూమ్ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న శ్రీదేవి ఒడ్డు ప్రాంతానికి వెళ్లే ప్రయత్నం చేయగా, మురుగు కాలువలో ప్రమాదవశాత్తు కాలుజారీ పడిపోయింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసులు మొత్తుకున్నప్పటికి భారీగా కురుస్తున్న వర్షతాకిడికి వస్తున్న వరద ఉద్రిత్తికి ఆమెను కాపాడలేకపోయారు. దీంతో స్పందించిన జిల్లా ఎస్పీ సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బ్రుందాలు కూడా రంగంలోకి దిగాయి. రామాలయం వద్ద కాల్వలో కొట్టుకుపోయిన శ్రీదేవి అనే మహిళా హెడ్ కానిస్టేబుల్ ను కరకట్ట స్లుఇజులు వద్ద హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి మృతదేహాన్ని ఎన్డీఆర్ఎఫ్ బ్రుందాల వారు బయటకు తీశారు. దీంతో భద్రాచలం పోలీస్ శాఖలో విషాదం నెలకొంది.. ఎంతో నిజాయితీగా విధులు నిర్వహించే శ్రీదేవి లేకపోవడంతో తోటి ఉద్యోగులు కన్నీరుమున్నీరైయ్యారు. ఆమె భర్త స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు. దీంతో జిల్లా పోలీసాధికారులు ఆమె మతిపట్ల సంతాపం తెలిపారు.



# నేలకొండపల్లి సర్పంచ్ కాంగ్రెస్‌కు గుడ్ బై

## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నవీన్

(నేలకొండపల్లి-విజయంన్యూస్)

పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద షాక్ తగిలిందనే చెప్పోచ్చు.. నేలకొండపల్లి మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన నేలకొండపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. శనివారం పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాగా పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కండువ కప్పి స్వాగతం పలికారు. సర్పంచ్ రాయపూడి నవీన్ తో పాటు మంగాపురం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ధారావత్ నాగేశ్వరరావు కూడా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కర్ని కచ్చితంగా ఆదుకుంటానని, అండగా ఉంటానని భరోసానిచ్చారు. కొత్త,పాత అందర్ని కలుపుకుని వెళ్తానని అన్నారు. నా మంచితనం, ప్రభుత్వ పథకాలు అమల తీరు, సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమాభివృద్ధి పథకాలకు అకర్షితులై పాలేరు నియోజకవర్గంలోని వందలాధి మంది ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాయపూడి నవీన్ మాట్లాడుతూ పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చేపట్టిన పథకాలు , ఆయన వ్యక్తిగతం నాకు చాలా బాగా నచ్చాయని, అందుకే కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరానని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం కోట్లాట తప్ప పార్టీ నాయకులు, కార్యకర్తల గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య హాజరైయ్యారు.

# వారంటీ లేని కాంగ్రెస్‌ను తరమికొట్టాలే: కేటీఆర్

- వచ్చే ఎన్నికలలో ప్రతిపక్షాలను ఫుడ్ బాల్ ఆడుకోవాలి..
- ఆరు దశాబ్దాలు అధికారం ఇస్తే కనీసం కరెంట్ కూడా ఇవ్వలేకపోయారు..
- ఖమ్మం పర్యటనలో కాంగ్రెస్ పై మండిపడిన మంత్రి కేటీఆర్
- ఖమ్మం మున్నేరుకు శాశ్వత పరిష్కారం కోసమే కరకట్ట
- మున్నేరు బాధితులకు అండగా ఉంటాం
- మనందరికి రాముడు, క్రిష్ణుడు ఎన్టీఆరే
- ఖమ్మం నగరం సుందరమైంది.. అదర్శనీయమైనది
- పువ్వాడ పట్టువీడని విక్రమార్కుడు
- కొనియాడిన మంత్రి కేటీఆర్
- ఖమ్మం నగరంలో రూ.1350 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు కేటీఆర్, పువ్వాడ



(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్)

వారంటీ లేని కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో లేకుండా తరమికొట్టాలని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం నగరంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రులు కేటీ.రామారావు, రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఖమ్మం మున్నేరు వద్ద నూతనంగా నిర్మాణం చేసిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మంత్రి కేటీఆర్ మాట్లాడారు. పసలేని పథకాలను చెబుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలు చేస్తున్న ప్రతిపక్షాలను వచ్చే ఎన్నికలలో ఫుడ్ బాల్ ఆడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వాళ్లకు ఆరు దశాబ్దాలు అధికారం ఇస్తే కనీసం కరెంట్ కూడా ఇవ్వలేకపోయారని, దేశంలోనే 24గంటల కరెంట్ రైతులకు ఉచితంగా అందిస్తున్న ఏకైకప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకే వారంటీ లేదని, అలాంటి పార్టీ వారంటి లేని పార్టీ గ్యారంటీ పథకాలు ఇస్తే ప్రజలు నమ్ముతారా..? అని ప్రశ్నించారు. 24గంటలు నిరంతరం మంచినీళ్ళు అందించే కార్పోరేషన్ ఖమ్మం కావాలని కొనియాడారు. ఖమ్మం నియోజకవర్గంలో గతంలో 4వందల కిలో మీటర్లు ఉండగా ప్రస్తుతం వెయ్యి కిలో మీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.. 1370 కోట్ల రూపాయలతో ఖమ్మంలో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరిపోయేదీపం, సచ్చిపోయిన పార్టీ అని, ఆ పార్టీని ప్రజలు ఆదరించొద్దన్నారు. కర్నాటక కాంగ్రెస్ నుండి తెలంగాణకు వందల కోట్ల రూపాయలు వస్తున్నాయి.. డబ్బులు తీసుకుని అభివృద్ధికి ఓటు వేయాలన్నారు. ఎన్టీఆర్ శిశ్యుడు కేసీఆర్ అని, మూడోసారి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కాబోతున్నారని జోస్యం చెప్పారు.

### మున్నేరు వరదబాధితులకు అండగా ఉంటాం:

ఖమ్మం నగరంలోని మున్నేరు ముంపు బాధితులకు తెలంగాణ ప్రభుత్వం కచ్చితంగా అండగా ఉంటుందని, ముంపు బాధితలకు శాశ్వత పరిష్కారం కోసమే కాంక్రీట్ గోడను నిర్మాణం చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని మున్నేరుకు ఇరువైపు కాంక్రీట్ కరకట్ట నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.1000 కోట్లను విడుదల చేయగా, ఆ నిర్మాణ పనులకు శనివారం రాష్ట్ర మంత్రులు కే.టి.రామారావు, వేముల ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఖమ్మం మున్నేరు సమీపంలోని వైకుంఠధామం వద్ద ఏర్పాటు చేసిన ఫైలాన్ ను మంత్రి కేటీఆర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది వరదలు వచ్చినప్పుడల్లా మున్నేరు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారందర్ని కాపాడుకోవడానికి చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి ఏఢాది బిక్కుబిక్కుమంటూ జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ మున్నేరు బాధితులకు అండగా ఉండాలని నిర్ణయించారని తెలిపారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కోరిక మేరకు మున్నేరు నదికి శాశ్వత పరిష్కారం కావాలనే ఆలోచనతో పొల్లేపల్లి నుంచి ప్రకాష్ నగర్ వరకు మున్నేరుకు ఇరువైపుల కాంక్రీట్ గోడను నిర్మాణానికి అంగీకరించారని, అందుకు గాను రూ.1000 కోట్లను సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేస్తూ కేబినెట్ లో కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. ఆ గోడ నిర్మాణం వల్ల మున్నేరు ప్రజలందరికి శాశ్వత పరిష్కారం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి,ఎంపీలు నామా నాగేశ్వరరావు,వద్దిరాజు రవిచంద్ర,పార్ధసారధి రెడ్డి,ఎమ్మెల్సీ తాత మధుసూదన్,మేయర్ పునుకొల్లు నీరజ తదితరులు పాల్గొన్నారు.

### మాకు రాముడైన, కృష్ణుడైన ఎన్టీఆర్ : కేటీఆర్

తెలుగు ప్రజలందరికి ఆరాధ్య దైవంగా కొలవబడే ఏకైక వ్యక్తి నందమూరి తారకరామారావు. ఆనాడు రాముడు ఎవరో, క్రిష్ణుడంటే ఎవరో ఎవరికి తెలియదు.. రాముడ్ని, క్రిష్ణుడ్ని ఎన్టీఆర్ లోనే చూసుకున్నాం. మాకు రాముడైన, కృష్ణుడైన ఎన్టీఆర్ మాత్రమేనని, ఆయన పేరు నాకు ఉండటం చాలా సంతోషమని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కల్వకుంట తారకరామారావు అన్నారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన మంత్రి కేటీఆర్ ఖమ్మం లకారం టాంక్ బండ్ పై రూ.1.37 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ పార్క్ ను మంత్రులు కేటిఆర్, పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఎంపీలు నామా నాగేశ్వర రావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు, కలెక్టర్ వీపీ గౌతమ్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తదితరులు ఉన్నారు.

రూ.10 కోట్లతో చెపట్టినున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.2.49 కోట్లతో నిర్మించనున్న అమృత్ 2.0 అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 20వ డివిజన్ ఎస్బీఐటీ ఇంజనీరింగ్ కళాశాల రోడ్ నందు మున్సిపల్ కార్పొరేషన్ అధ్వర్యంలో రూ.71 లక్షలతో నిర్మించిన స్పోర్ట్స్ పార్క్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ఎంతో ఆప్తుడు విశ్వ విఖ్యాత నందమూరి తారక రామారావు రాముడు ఎలా ఉంటాడో తెలీదు, కృష్ణుడు ఎలా ఉంటాడో తెలీదు మాకు రాముడైన, కృష్ణుడైన ఆయనే. తెలుగు వారంటూ ఉన్నారు. భారత దేశంలో అంటే వారిని గుర్తించేలా చేసింది ఎన్టీఆర్. చరిత్రలో మహనీయుల స్థానం అజరామనీయం అందులో ఎన్టీఆర్ స్థానం పదిలం. ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం రావడం నా అదృష్టం. మంత్రి పువ్వాడ కు ధన్యవాదాలు. నాకు తారక రామారావు అనే పేరు ఉండటం చాలా సంతోషంగా ఉంది. దక్షిణ భారత దేశంలో హ్యాట్రిక్ ఎవరు కొట్టలేదు, అన్న ఎన్ టీ ఆర్ కూడా కొట్టలేదు.. అది సీఎం కేసీఆర్ కి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు నామా నాగేశ్వర రావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు, కలెక్టర్ వీపీ గౌతమ్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తదితరులు ఉన్నారు.

# ఎన్ఆర్ఐ ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మంత్రి అవిష్కరిస్తారా

- చంద్రబాబు అరెస్టును వక్రీకరించి మాట్లాడిన కేటీఆర్ ఏం ముఖం పెట్టుకుని ఎన్టీఆర్ విగ్రహాన్ని అవిష్కరించారు
- పూలమాల వేయకుండా, అన్నదానం పెట్టకుండా తూతూ మంత్రంగా అవిష్కరించడం అవమానకరం
- విలేకర్ల సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు రామనాథం



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఎన్ఆర్ఐలు తమ అభిమానంతో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహాన్ని లకారం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేస్తే, తెలుగుదేశం పార్టీని విమర్శస్తున్న మంత్రి కేటీఆర్ అవిష్కరించడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు రామనాథం అన్నారు. శనివారంఖమ్మంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మంత్రి కేటీఆర్ పై మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఖమ్మంలో ఎన్.ఆర్.ఐ ఏర్పాటు చేసినటువంటి భారీ విగ్రహాన్ని టిఆర్ఎస్ పార్టీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించడాన్ని తెలుగుదేశంపార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా తెలంగాణలో నిరసనలు ర్యాలీలు ఆందోళనలు చేయొద్దని, ఆంధ్రాలో చేసుకోమని అన్న వ్యాఖ్యలకు మండిపడ్డ ఆయన, అలా మా నాయకుల్ని మమ్మల్ని నిందించి ఖమ్మం పర్యటనలో భాగంగా ఎన్టీఆర్ అభిమానులకు సమాచారం ఇవ్వకుండా అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏ ముఖం పెట్టుకొని ఆవిష్కరించారని ఆరోపించారు. స్వార్ధ రాజకీయాల కోసం తెలుగు అభిమానుల ఓట్ల కోసం మళ్లీ గెలవాలని తపనతో హడావుడిగా అంతటి మహ నాయకుని విగ్రహా ఆవిష్కరణను తూతూ మంత్రంగా అవిష్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఒక పూలమాల లేకుండా అన్నదానం లేకుండా అవిష్కరణ చేయడం బాధాకరమన్నారు. అభిమానులు ఎంతో గొప్పగా చేయాలనుకున్నప్పటికి అభిమానుల ఆశలను నీరుగార్చారని విమర్శించారు. దానికి తోడు వారి వారసుల చేతుల మీద జరిగి ఉంటే వారు తృప్తి చెందేవారు కానీ తెలంగాణలో టిడిపినే లేకుండా చేయాలనుకుని నీచపు రాజకీయాలు చేసే వారి చేతుల మీదుగా ఆవిష్కరించబడడం బాధాకరమన్నారు. ఇష్టం లేక వారి ముఖాన ముసుకు తీయలేకపోయి వెనుదిరిగారని ఆరోపించారు. అంతేకాకుండా భద్రాద్రి రామునికి రూ.1000 కోట్లు ఇస్తానని అబద్ధపు హామీలు ఇచ్చిన నాయకత్వానికి చెంపపెట్టుగా ప్రకృతి బీభత్సం సృష్టించి పర్యటనను అడ్డుకుందన్నారు. ఇక్కడ తారక రాముడు అక్కడ భద్రాద్రి రాముడు నెరవేర్చలేని హామీల పాలన అసంతృప్తిగా ఉన్నట్లు వీధి వైపరిత్యాలు సూచిస్తున్నాయన్నారు. ఇలాంటి వైపరీత్యాలు ప్రజలు గమనిస్తున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ పాలకులార ఈసారి ఎన్నికల్లో మీ ఓటమి ఖాయం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హాజరైయ్యారు.

# మనది ప్రజాస్వామ్యమా, రాచరికమా..?

## కెటిఆర్ జిల్లాకు వస్తే అక్రమ అరెస్టులెందుకు?

## తీవ్రంగా ఖండించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం, సెప్టెంబర్ 30(విజయంన్యూస్):** ముఖ్యమంత్రి కొడుకు కెటిఆర్ జిల్లాకు వస్తే ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల కార్యకర్తలు బయట తిరగకూడదా? మనది ప్రజాస్వామ్యమా, లేక రాచరికమా? అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కెటిఆర్ జిల్లా పర్యటన సందర్భంగా సిపిఎం వైరా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ భూక్యా వీరభద్రం, వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావులను వైరాలో తమ ఇండ్లలో ఉండగా అక్రమంగా అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారన్నారు. వైరా ఎం.ఎల్.ఎ. రాములు నాయక్ పర్మిషన్ తీసుకొని పామాయిల్ రైతుల సమస్యలపై మెమోరాండం యివ్వటానికి వెళ్ళిన రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సొసైటీ డ్కైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, రైతు సంఘం నాయకులు చింతనిప్పు చలపతిరావు, సంక్రాంతి పురుషోత్తంలను అంజనాపురం (కొణిజర్ల) సభ వద్ద అరెస్టు చేశారని, రఘునాథపాలెం మండల కార్యదర్శి నవీన్ రెడ్డిని ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం వద్ద, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.బషీర్‌తో పాటు జిల్లావ్యాప్తంగా డివైఎఫ్ఐ నాయకులను, ఖమ్మంలో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండిరచారు. ప్రజలంటే ప్రభుత్వానికి భయం పట్టుకుందన్నారు. ప్రజల్లో తమ పార్టీకి నిజంగా అభిమానం వుంటే అభివృద్ధి కార్యక్రమాలకు కూలియిచ్చి ఎందుకు పట్టుకొస్తున్నారని ప్రశ్నించారు. అభివృద్ధి కార్యక్రమాల పేరుతో కెటిఆర్ చేసిన పర్యటన ఎన్నికల పర్యటన లాగానే వుంది. పైగా ఎప్పుడో ఏడాది క్రితం ప్రారంభమైన మున్సిపల్ కార్యాలయాన్ని, 6 నెలల క్రితమే ప్రారంభమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను, గోళ్ళపాడు ఛానల్, పార్కులను మళ్ళీ ప్రారంభించడం అనేది ఎన్నికల స్టంట్ మాత్రమే అని ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం పట్ల కనీస గౌరవం లేదని, తాము ప్రజా ప్రతినిధులమని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలనేది మర్చిపోయి, అహంకారపూరితంగా, పెత్తందారులుగా, నియంతలుగా ప్రజలను అణచివేసే వైఖరిని కొనసాగిస్తే ప్రజాస్వామ్యమే ప్రాణంగా భావించే ఖమ్మం జిల్లా ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరిక చేశారు.

# ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే ముందస్తుగా అరెస్టుల పర్వం

**మణుగూరు సెప్టెంబర్ 30 విజయం న్యూస్**

కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు గురజాల గోపి బిఎస్పీ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఇర్పా రవి పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ అల్లం కోటి ముందస్తు అరెస్ట్ లను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పర్యటనలో ఐటి శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా మణుగూరు మండలంలోని ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ఈ ప్రభుత్వం పిరికిపంద చర్యగా అభివర్ణించారు.. భద్రాచలానికి గతంలో కేసీఆర్ వచ్చినప్పుడు 100 కోట్ల రూపాయలు హామీ ,వరదలు వచ్చినప్పుడు వెయ్యి కోట్ల రూపాయల హామీ, తక్షణ సాయం కోసం ప్రకటించిన పదివేల రూపాయలు ఇప్పటివరకు అతిగతి లేదని మండిపడ్డారు. వీటిని ఎక్కడ ప్రశ్నిస్తాము అని పర్యటన అడ్డుకుంటామని భయంతో ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టు చేయడం , బిఆర్ఎస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు నిదర్శనమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించే హక్కు ఉందని ఈ సందర్భంగా పలికారు. సాక్షాత్తు భద్రాద్రి రాములవారిని మోసం చేసిన ఈ కెసిఆర్, ఇప్పుడు కే సి ఆర్ తనయుడు కేటీఆర్ వచ్చి మరొక్కసారి భద్రాద్రి ప్రజలను మోసం చేయడానికి మోసపూరిత హామీలతో రాముల వారిని మోసం చేయటానికి వచ్చిన కేటీఆర్ ను భద్రాద్రి ప్రజలు స్వచ్ఛందంగా ప్రజా సమస్యలపై నిరసన తెలపాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఏ ముఖం పెట్టుకొని భద్రాచలం వచ్చారని, ఓటు అడిగే నైతిక అర్హత లేదని విమర్శించారు. అరస్ట్ అయినవారిలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గురజాల గోపి, బిఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇరుపా రవి, పినపాక నియోజకవర్గం బిఎస్పీ పార్టీ ఇన్చార్జ అల్లం కోటి ఉన్నారు.





# ఎస్సీల సమస్యలను తీరుస్తానని ఎమ్మెల్యే కందాల హామీ

**(కూసుమంచి-విజయం న్యూస్)**

కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్సీ (మాల) సామాజిక వర్గానికి స్మశాన వాటిక, కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లు, స్మశానం చుట్టు ప్రహరి గోడ నిర్మాణం, కావాలని శనివారం పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాల మాట్లాడుతూ మీకున్న సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. వెంటనే సర్పంచ్ చెన్నా మోహన్ రావు కి ఫోన్ చేసి స్మశాన వాటిక సిసి రోడ్లు వేయాలని ఆదేశించారు. అలాగే మీరు ఎవరిని నమ్మద్దని, మీ సమస్యలను తీర్చి నాయకుడిని నమ్మి ఓటేయాలని మీకోసం నిరంతరం పనిచేస్తానని, మీరు నా దగ్గరికి ఎప్పుడైనా రావచ్చని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మాల సామాజిక వర్గ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల హాజరుశాతాన్ని పెంపొందించాలి

## – డిఐఓ రవిబాబు

**ఏన్కూరు, సెప్టెంబర్ 30(విజయం న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని డిఐఓ రవి బాబు కోరారు. శనివారం ఆయన ఏన్కూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లను కళాశాల పరిసరాలను కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఎంసెట్ జేఈఈ నీట్ తదితర పరీక్షలకు తగిన శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వం ఇస్తున్న ఉచిత పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ విషయమై కళాశాల గ్రంధాలయాన్ని సందర్శించి లైబ్రేరియన్ కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హెచ్.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు జి.సుందర్, కృష్ణప్రసాద్, రామారావు, వెంకటేశ్వరరావు, కిషోర్, రాజన్న, సాంబ, లక్ష్మీనరసింహారావు, విజయలక్ష్మి, లావణ్య, రమాదేవి, కవిత, మస్తాన్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఏన్కూరులో పలువురు నాయకులు అరెస్ట్

**ఏన్కూరు, సెప్టెంబర్ 30(విజయం న్యూస్):** రాష్ట్ర మంత్రి కేటీఆర్ పర్యటనను పురస్కరించుకొని పోలీసులు ముందస్తుగా శనివారం ఏన్కూరులో సిపిఎం గిరిజన సంఘం నాయకులతో పాటు పలువురు నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. సిపిఎం నాయకులు బానోతు బాలాజీ, రాయప్ప, న్యూడెమోక్రసీ నాయకుడు పుచ్చకాయల వెంకన్న తదితరులను అరెస్ట్ చేశారు. అనంతరం విడుదల చేశారు.

# ఏన్కూరు ఇంచార్జి ఎండిఓగా కృష్ణ



**ఏన్కూరు, సెప్టెంబర్ 30(విజయం న్యూస్):** ఏన్కూరు మండల ఇంచార్జు ఎండిఓగా తుమ్మలపల్లి కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా పరిషత్ సీఈఓ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. కృష్ణ ఇదే మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నారు. ఇక్కడ ఎండిఓగా పనిచేసిన వేణుమాధవ్ గత కొన్ని రోజుల క్రితం డిఆర్డిఏ కార్యాలయంలో విజిలెన్స్ అధికారిగా బదిలీపై వెళ్లారు. దీంతో ఇక్కడ పనిచేస్తున్న సూపరింటెండెంట్ కృష్ణకు ఎండిఓగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు.



# జోనల్ స్థాయి క్రీడా విజేతలకు బహుమతులు

**ఏన్కూరు, సెప్టెంబర్ 30 విజయం న్యూస్):** ఏన్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జోనల్ స్థాయి క్రీడా పోటీలు శనివారం సాయంత్రంతో ముగిశాయి. తొలి రోజు బాలికలకు శనివారం బాలురకు క్రీడా పోటీలు జరిగాయి. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ తదితర పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాధావత్ బుజ్జి, ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, ఎస్సై రవి, హెచ్ఎం సైదయ్య, ఉప సర్పంచ్లు వేముల రమేష్, నామ వెంకయ్య, ఆరెం రామయ్య, హరికృష్ణ, కోటేశ్వరరావు, పిఈటిలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తుంగ పూస లాంటిది

(మొదటిపేజీ తరువాయి..)

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసి ఉండకపోతే నీకు నీ కుటుంబానికి బతుకే లేదని కాంగ్రెస్‌ను విమర్శించే ముందునీ స్థాయి ఏంటో ఆలోచించుకోవాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా కెటిఆర్ కాంగ్రెస్ పై చేసిన విమర్శలకు గట్టి కౌంటర్ ఇచ్చారు. జిల్లా పర్యటనలో బాగంగా పది ఏండ్లుగా జిల్లాకు ఏం చేశారో చెప్పకుండా కెటిఆర్ కాంగ్రెస్ పై విషం చిమ్మే ప్రయత్నం చేశారని, దీన్ని బట్టి చూస్తుంటే చెప్పుకోడానికి ఖమ్మం లో ఆయన చేసింది శూన్యమని స్పష్టం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లతో తండ్రీ కొడుకులకు భయం పట్టుకుందని అందుకే సుడిగాలి పర్యటనలు చేస్తూ కాంగ్రెస్ పై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ కు ఎన్నో ఏండ్ల నాటి చరిత్ర ఉందని ఖమ్మంలో నెలకొన్న పరిశ్రమలు కాంగ్రెస్ ప్రభుత్వం నాటి హయాంలో ఏర్పాటు చేసినవే అని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వాటి అమలు తీరుపై రిప్రజెంటేషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న మమ్మల్నీ పోలీస్ లతో అడ్డుకున్నారని మండిపడ్డారు.పది ఏ%శీ%డ్లలో బీఆర్ఎస్ సాధించిన ప్రగతి లిక్కర్, లీకుల స్కాం లే అని ఎద్దేవ చేశారు.ప్రాజెక్ట్ ల పేరుతో కొన్ని లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారని కాగ్ నివేదికలే చెపుతున్నాయని గుర్తు చేశారు.ఖమ్మంలో కార్పొరేషన్ ని బ్యాంక్ కు తాకట్టు పెట్టి వంద కోట్ల రూపాయల అప్పు తీసుకున్న నీచమైన పాలన ఎప్పుడు ఎక్కడ జరగలేదని మండిపడ్డారు. ఇచ్చిన మాట తప్పని ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని ముఖ్య మంత్రి ఎవరైనా, ప్రధాన మంత్రి ఎవరైనా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పై అవాకులు చెవాకులు మానేసి ప్రజా సమస్యల పై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ... కెటిఆర్ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ ను చూస్తుంటే పువ్వాడ అజయ్ కు మంత్రి కెటిఆర్ ఎంత భయపడుతున్నారో దీన్ని బట్టి అర్థం అవుతోందని అన్నారు. బిసి రుణాలు,మైనార్టీ రుణాలు, దళిత బంధు ల పేరుతో ప్రజలను మభ్య పెడుతూ మళ్ళీ ఓట్లు అడిగి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. అరవై యేండ్ల లో కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నిస్తున్నారని అరవై యేండ్ల లో కాంగ్రెస్ ప్రత్యేక తెలంగాణ ఇచ్చిందని మీరు ఇప్పుడు అనుభవిస్తున్న భోగ భాగ్యాలను కాంగ్రెస్ వేసిన భిక్ష కాదని అని ఎద్దేవా చేశారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ హంగు ఆర్భాటాలతో హడావడిగా వచ్చి అభివృద్ధి చేస్తాం అని శంకుస్థాపనలు చేస్తే నమ్మడానికి ఖమ్మం ప్రజలు తెలివి తక్కువ వాళ్ళు ఏం కాదని గుర్తు చేశారు. మీరు ఏంటో మీ ప్రభుత్వం ఏంటో ఇక్కడి ప్రజలకు తెలుసు అని మీ దోపిడీ, కమిషన్ల కాంట్రాక్టలతో విసుగు చెందారని అన్నారు. నిధులు నీల్లు నియామకాలు అంటూ కల్లబొల్లి మాటలతో అధికారం దక్కించుకుని ఒక్క ఉద్యోగ నియామక ప్రక్రియ ను పూర్తి చేయలేని అసమర్థ నాయకత్వం రాష్ట్రంలో ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని అక్రమలతో సంపాదించిన సొమ్మును అంతా ప్రజలకు పంచి పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మిక్కిలి నేనీ మంజుల, పి సి సి సభ్యులు జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొడ్డా నగేష్, మహ్మద్ రఫేదా బేగం, పల్లెబోయిన భారతి చంద్రం, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపే అభివృద్ధికి మలుపు: మంత్రి కేటీఆర్



(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములు నాయక్, రాజ్యసభ సభ్యులు గాయత్ర రవి, బండి పార్థసారథిరెడ్డి లు శంకుస్థాపన చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామ నాగేశ్వరరావుకి ఘన స్వాగతం పలికారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోని అంజనాపురం గ్రామంలో గోద్రెజ్ కంపెనీ అధ్వర్యంలో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజలను ఉద్దేశించి మంత్రి కేటీఆర్ మాట్లాడుతు ఫ్యాక్టరీని ఈ ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా పైకి ఎదగాలన్నారు. వారెంట్ లేని కాంగ్రెస్ ను వచ్చే ఎన్నికల్లో అడ్రెస్ లేకుండా చేయాలని పిలుపునిచ్చారు.

### రాష్ట్రంలో గులాబీ విప్లవం నడుస్తున్నది: మంత్రి

రాష్ట్రంలో ఐదు విప్లవాలు కొనసాగుతున్నాయని, హరిత విప్లవం, శ్వేత విప్లవం, గులాబీ విప్లవం, గ్రీన్ గ్రాస్ విప్లవం, నీటి విప్లవం దిగ్విజయంగా కొనసాగుతున్నాయని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 5 రకాల విప్లవాల ద్వారా రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి పాటు పడుతున్నామని కేటీఆర్ అన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ గోదావరి, కృష్ణ జలాలను ఓడిసిపట్టి రైతులకు అందించాలనే సంకల్పంతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా



ఈ రోజు గ్రామంలో పంచ విప్లవాలు సాధ్యమయ్యాయన్నారు. హరిత విప్లవం ద్వారా ఎన్నడూ చూడని విధంగా వరి ధాన్యం పండించి పంజాబ్, హర్యానాను తలదన్నేలా తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు. నీలి విప్లవం ద్వారా చెరువులో కాలువలు నిండుకుండలా మారి మత్స్యకారులకు చేపల పెంపకం జరిగిందన్నారు.. గులాబీ విప్లవం ద్వారా పశు వు సంపద ప్రోత్సాహంతో మాంసం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ గా ఉందన్నారు. శ్వేత(క్షీర) విప్లదం ద్వారా ప్రభుత్వ ప్రోత్సాహంతో నష్టాల్లో ఉన్న పాల డైరీలు లాబాల బాటలో నిలిచాయన్నారు. పసుపు విప్లవం ద్వారా పామాయిల్ వంటి నూనె ఉత్పత్తిలో తెలంగాణ రాబోయే రోజుల్లో ముందుంటుందని. తెలిపారు. పామాయిల్ పెంపకం ద్వారా ఎకరాకు రూ.1.20 నుంచి 1.50 లక్షల ఆదాయాన్ని రాబట్టుకోవచ్చుఅన్నారు. పామాయిల్ పంట వేసిన తర్వాత మొదటి నాలుగు సంవత్సరాలలో అంతర్ పంటల ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు అన్నారు. నాలుగోవ సంవత్సరం నుండి పామాయిల్ గెల్లలు రావడం మొదలవుతుందన్నారు. పామాయిల్ తోటలతో కోతుల బెడద, పురుగుల బెడద ఉండదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంత అభివృద్ధి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు కొంతమంది అవకాశవాదులు వస్తున్నారని వారి మాటలను నమ్మొద్దు అన్నారు. ఖమ్మం వైరా నియోజకవర్గాల్లో డబ్బులు ఇచ్చి ఓటర్లను కొనే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటే 420 పార్టీ అని, ఆ పార్టీకే గ్యారెంటీ లేదని... ప్రజలకు ఏం గ్యారంటీ ఇస్తారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రెండు వందల పింఛన్ నుంచి రూ. 2000 ఇచ్చిన ఘనత కేసీఆర్దే అన్నారు. పార్టీల్లో అవకాశం రాకపోతే పార్టీలు మార్చే



నాయకులు మనకు వద్దని, నియోజకవర్గంలో టికెట్ రాకపోయినా రాములన్నమనకి గ్యారెంటీగా నిలిచారని ఇలాంటి వారిని నమ్మాలని మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోని ఆదర్శంగా నిలిచాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్, బానోత్ చంద్రావతి, జిల్లా కలెక్టర్ వి.పీ.గౌతమ్, సీపీ విష్ణు వారియర్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, గోద్రెజ్ కంపెనీ చైర్మన్ నిర్వాహకులు పాల్గొన్నారుగ



## నేడు పాలేరులో పొంగులేటి పర్యటన

(పాలేరు-విజయం న్యూస్)

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గంలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం, మందడి నర్సయ్యగూడెం, జక్కేపల్లి, గోరిలాపాడుతండా, జుజ్జులరావు పేట, పాలేరు, ఎర్రగడ్డ తండా, క్రిష్టాపురం, చేగొమ్మ, జీళ్ళచెరువు గ్రామాలను, ఖమ్మం రూరల్ మండలంలోని కామంచికల్, జానాబాద్ తండా, మద్దివారి గూడెం తదితర గ్రామాలను సందర్శిస్తారన్నారు. ఆయా గ్రామాలను సందర్శించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. కావున నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.